విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ బుధవారం 6 నవంబర్ 2024 పేజీలు :5 వెల : 2.00


# స్వేచ్ఛకే అమెరికన్ల ఓటు

## విద్వేషానికి ఓటమి తప్పదు




**మన వార్త** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ మొదలైంది. ఈ ఎన్నికల్లో అధికార డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా కమలా హారిస్, రిపబ్లిన్ పార్టీ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ తలపడుతున్నారు. ఈసారి ఎన్నికల్లో ఈ ఇద్దరి మధ్యనే హెూరాహెూరీ పోరు జరుగుతోంది. ఇక ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారనేది ఉత్కంఠగా మారింది. సర్వే సంస్థలు కూడా ఈసారి గెలుపును అంచనా వేయలేకపోయాయి. దీంతో ఫలితాల కోసం అమెరికన్లే కాదు యావత్ ప్రపంచం ఉత్కంఠగా ఎదురు చూస్తోంది. ఇక ఎన్నికలకు ముందు అభ్యర్థులిద్దరూ చివరి ప్రయత్నంలో ఓటర్లను తమవైపు తిప్పికునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ట్రంప్ మరోమారు అమెరికన్లకు అనుకూలంగా వలసలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. ఇక కమలా హారిస్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. డొనాల్డ్ ట్రంప్ నమ్ముకున్న విద్వేషాన్ని, విభజన వాదాన్ని అమెరికన్లు ఓడించడం కాయమని ధీమా వ్యక్తం చేశారు. 'స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల పరిరక్షణకు ఓటు వేయాలని దేశం పట్టుదలగా ఉంది. నెలల తరబడి దేశవ్యాప్తంగా జరిపిన ప్రచారంలో భాగంగా నాకిది కొట్టొచ్చినట్లు కనిపించింది' అని తెలిపారు. మిషిగన్‌లో ర్యాలీ..ఇక ప్రచారం తుది దశలో కీలకమైన స్వింగ్ రాష్ట్రాల్లో ఒకటైన మిషిగన్‌లోని డెట్రాయిట్‌లో కమలా హారిస్ ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమలా మాట్లాడుతూ 'ఈసారి రెడ్(రిపబ్లికన్లకు ఓటేసేవి)స్టేట్స్, బ్లూ(డెమొక్రాట్లకు అనుకూలంగా ఓటేసేవి)స్టేట్స్ అంటూ విడిగా లేవు. అన్ని రాష్ట్రాలు కలిపి చారిత్రాత్మక తీర్పు ఇవ్వనున్నాయి. మార్పు కోసం అమెరికా యువత ఈసారి భారీగా కదం తొక్కుతున్నారు. దేశ మౌలిక విలువల పరిరక్షణకు ముందుకు వస్తున్నారు' అని వివరించారు. ఫలితాలపై ఉత్కంఠ..ఇక అమెరికా ఫలితాలపై మాత్రం ఇప్పటికీ ఉత్కంఠ కొనసాగుతోంది. ఎవరు గెలుస్తారని అగ్రరాజ్యంలోని ప్రముఖ సర్వే సంస్థలేవీ పసిగట్టలేకపోయాయి. ఓటరు నాడి పట్టుకోవడంలో అన్ని సంస్థలు విఫలమయ్యాయి. ఇది నిజమంగా అమెరికా ఓటర్ల విజయంగానే చెప్పాలి. ఇప్పటికే అమెరికాలో బ్లూ, రెడ్ రాష్ట్రాలు ఉన్నాయి. స్వింగ్ స్టేట్స్ మాత్రమే విజేతను నిర్ణయిస్తాయి. 2020 ఎన్నికల్లో స్వింగ్ స్టేట్స్ ఓటర్లు డెమొక్రాట్లవైపు మొగ్గు చూపారు. ఇప్పుడు ఎవరికి ఓటు వేస్తారన్నది తెలియడం లేదు.

# హైదరాబాద్‌లో ఇకపై హెల్మెట్ మస్ట్

## హెల్మెట్ లేకుండా బైక్ నడిపితే కఠిన చర్యలు




**మన వార్త** హైదరాబాద్ నగరంలో ఇకపై హెల్మెట్ తప్పనిసరి చేస్తున్నట్లు ఎాలీ స ల ం ప్రకటించారు. హెల్మెట్ లేకుండా బైక్ నడిపితే కఠిన చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు. కఠినంగా నిబంధనలు అమలు చేయాలని పోలీసులు నిర్ణయించారు. అందులో భాగంగా ట్రాఫిక్ పోలీసులు నగరంలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. హెల్మెట్ లేకుండా బైక్ నడిపితే 200 రూపాయలకు జరిమానాను పెంచారు. రాంగ్ సైడ్, రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపినా సీరియస్ యాక్షన్ తీసుకోవాలని పోలీసులు డిసైడ్ అయ్యారు. రాంగ్ సైడ్, రాంగ్ రూట్ వెళితే 2000 రూపాయల జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. సిటీలోని రోడ్డు ప్రమాదాలపై ఇప్పటికే హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. పబ్‌ల ఎదురే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని హైకోర్టు ఇప్పటికే ఆదేశించింది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నిబంధనల గురించి.. అడిషనల్ సీపీ ట్రాఫిక్, విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. నేటి నుంచే హెల్మెట్ మస్ట్ నిబంధన అమల్లోకి తెచ్చామని చెప్పారు. బైక్ నడిపే వాళ్ళలో నూటికి నూరు శాతం మంది హెల్మెట్ ధరించి వాహనం నడిపేలా లక్ష్యం పెట్టుకున్నామని తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లు పెట్టి నిబంధనలు అమలు చేస్తామని, రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపితే 2 వేల రూపాయలు ఫైన్ విధిస్తామని వాహనదారులను హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న టూ వీలర్స్ బాధితుల్లో ఎక్కువ మంది హెల్మెట్ లేకపోవడం వల్లే చనిపోతున్నారని ఆయన వివరించారు. ప్రమాదాలను నివారించేందుకే నిబంధనలు కఠినతరం చేశామని స్పష్టం చేశారు.

## వరంగల్ నగర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి



**మన వార్త** మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన వరంగల్ జిల్లా అభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పాల్గొన్నారు. సమావేశంలో ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో రాజధాని వరంగల్ నగర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిపెట్టారన్నారు. వరంగల్ కు మంజూరైన సైనిక్ స్కూల్ పనులు ప్రారంభించాలని గతంలో ఢిల్లీలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని కలిసి లేఖను అందజేసినట్లు తెలియజేశారు. సైనిక్ స్కూల్ పాత పద్ధతిలోనే పనులు ప్రారంభించాలని కోరారు. కేంద్రం నుంచి ప్రధానమంత్రి మిత్రా ఫండ్స్ తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో జోరుగా కల్తీ మిరప పొడి అమ్మకాలు




**మన వార్త** హైదరాబాద్ సిటీలో నిత్యావసరాల కల్తీ రోజురోజుకు పెరిగిపోతుంది. నిత్యావసరాలుగా మనం రోజు ఉపయోగించే పసుపు, అల్లం, వెల్లుల్లి పేస్ట్, సబ్బులు, నూనెలు ఇలా అన్ని రకాల వస్తువులు కల్తీ చేస్తున్నారు కల్తీగాళ్లు. హైదరాబాద్ సిటీలో ఏది కొనాలన్నా..జనం కల్తీ భయంతో జంకుతున్నారు. ఇటీవల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్, నూనెలు తయారు చేసి అమ్ముతున్న ఘటనలు వెలుగు చూడగా..తాజాగా కల్తీ కారం తయారు చేస్తున్న ఓ వ్యక్తిని హైదరాబాద్ సెంట్రల్ జోన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆఫ్జల్ గంజ్ లో ఓ ఇంటిపై దాడి చేసిన సెంట్రల్ జోన్ పోలీసులు.. 35 కేజీల కల్తీ కారం పొడిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు రూపారామ్ ఖత్రీని అరెస్ట్ చేశారు. కారం పొడి ఎర్రగా కనిపించేందుకు, తూకం వచ్చేందుకు ఎరుపు రంగు, విషపూరిత రంగులు, నూనెలు కలిపి కల్తీ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కల్తీ కారం పొడిని బ్రాండెడ్ కంపెనీల పేర్లతో ప్యాకింగ్ చేసి అమ్ముతున్నట్లు తెలిపారు.








మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఎద్దేడ్చిన ఎవుసం.. రైతేడ్చిన రాజ్యం

### బాగుపడదు : రఘునందన్ రావు




ఎద్దేడ్చిన ఎవుసం.. రైతేడ్చిన రాజ్యం బాగుపడదని ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. సోమవారం మహమ్మద్ నగర్ వీఏసీఎస్? బిల్డింగ్? ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని చెప్పి కేవలం సన్నవడ్లకు మాత్రమే ఇస్తామనడం సరికాదన్నారు. రుణమాఫీ విషయంలో రెండు లక్షల లోపు రుణం ఉన్న రైతులకు 40 శాతం మందికి ఇప్పటికీ రుణమాఫీ కాలేదని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి రైతులందరికీ రుణమాఫీ చేసి ఆదుకోవాలన్నారు. ఎమ్మెల్యే సునీతా రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలన్నారు. సన్న, దొడ్డు తేడా లేకుండా అన్ని వడ్లకు బోనస్ ఇవ్వాలన్నారు. బీజేపీ జిల్లా నాయకుడు రాజేందర్, మండల అధ్యక్షుడు రాకేశ్, బీఆర్ఎస్ నాయకులు పోల నవీన్, దుర్గారెడ్డి, ఎల్లం, ప్రవీణ్ కుమార్, మహిపాల్ రెడ్డి, రవి సాగర్, ప్రతాప్ గౌడ్ ఉన్నారు.

## ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి



**-కాంగ్రెస్ పార్టీ నడికూడ మండలం అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్...**

**హన్మకొండ జిల్లాబీ నడికుడ నవంబర్05బీ(మన వార్త ప్రతి నిధి శనిగరపు రమేష్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు నడికూడ మండల ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని నడికూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ కోరారు. నడికూడ మండల కేంద్రంలో మంగళవారం పరకాల ఎమ్మెల్యే లిరేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నడికూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్ల నవీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 వ తేదీ నుండి మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి కుటుంబం యొక్క పూర్తి వివరాలను సర్వే చేయడానికి అధికారులు వస్తున్నారని వారందరికీ మండల ప్రజలు సహకరించి మీ కుటుంబ సభ్యుల వివరాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పం కుమారస్వామి గ్రామ ప్రధానకార్యదర్శి జీల శ్రీనివాస్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి యుగేందర్, ఇందిరమ్మాహౌ కమిటీ సభ్యులు రావుల సురేష్, దుప్పటి సదానందం, జీల కుమార్, నీలాటి రజిత, అప్పం రేణుక,బూత్ సభ్యులు దుప్పటి అనిల్, అల్లూరు బాబు, నీరాటి రాములు, అట్టెం బాబు,బుర్ర నరేష్, జంగిలి శ్రీకాంత్, జంగిల్ పరుశురాం దుప్పటి మల్లేష్, అల్లూరి బాబు, కాకి బద్రి పాల్గొనడం జరిగింది.

## వేములవాడ బద్ది పోచమ్మ అమ్మవారికి ఘనంగా బోనాల నైవేద్యాలు



**వేములవాడ, నవంబర్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి ఇష్టమైన బోనాల నైవేద్యాలు సమర్పించుకొని సేవలో తరించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో దర్శనంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈవో వినోద్ రెడ్డి, పర్యవేక్షించారు.వారి వెంట అనుబంధ ఆలయం పర్యవేక్షకులు వెంకట ప్రసాద్, ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, పి.ఆర్.ఓ ఎడ్ల శివ సాయి,లు ఉన్నారు.

## బీసీల హక్కులను కాపాడుకోవాలి



**-బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్..**

**శంకరపట్నం,నవంబర్ 05(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్ మాట్లాడారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల6 తారీకు బుధవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా కుల గనణ చేపడుతున్న నేపథ్యంలో బిసి కులాలకు చెందిన ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు, యువజనులు ఉద్యోగులు, బిసి కులాల మేధావులు, వివిధ కులాల సంఘాల నాయకులు,కులగణనలో ప్రతి ఒక్కరు పాల్గొని,బీసీల హక్కులను కాపాడుకోవాలని సూచించారు.బీసీ హక్కుల సాధనకై ఏర్పడిన బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ చేసిన పోరాటాల ఫలితంగానే ఈ కులగణన జరుగుతుందని, కుల గణన సాధన కోసం బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ప్రాణాలకు లెక్క చేయకుండా 10 రోజులు ఆమరణ దీక్ష చేశారని గుర్తు చేశారు.ఆయన పోరాట ఫాలితంగానే ఈ విజయం సాధించామని ఇది బీసీల ఉద్యమ విజయమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణనలో 139 బిసి కులాలకు చెందిన ప్రజలు ఎక్కడికక్కడ తమతమ కులాల జనాభా లెక్కల వివరాలను ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లకు సమగ్ర కులాల సమాచారం అందజేయడం ద్వారా జనాభాలో అధిక శాతం బీసీలకు భవిష్యత్తులో అనేక రకాలైన ఉపయోగాలు ఉంటాయని,విద్య,వైద్య, ఉపాధి రంగాలతో పాటు రిజర్వేషన్లు రాజకీయంగా ఎదుగుదలకు ఉపయోగపడే ఈ కులగనన విజయవంతం చేయాలని సూచించడం జరిగింది.అలాగే బీసీలకు అన్యాయం జరుగుతుందని, బీసీలకు అన్యాయం జరగకుండా ఉండాలంటే బీసీలందరూ ఏకం కావాలని కోరారు.

## ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి..



**-కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు: ఓరుగంటి రాజయ్య..**

**హన్మకొండ జిల్లాబీ నడికుడ నవంబర్05బీ(మన వార్త ప్రతి నిధి శనిగరపు రమేష్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు నార్లాపూర్ ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని నార్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రాజయ్య కోరారు. పరకాల ఎమ్మెల్యే లిరేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నార్లాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి రాజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ నెల 6 వ తేదీ నుండి గ్రామంలో ప్రతి కుటుంబం యొక్క పూర్తి వివరాలను కుటుంబ సర్వే చేయడానికి అధికారులు వస్తున్నారని వారందరికీ గ్రామ ప్రజలు సహకరించి మీ కుటుంబ సభ్యుల వివరాలను అందజేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్యనాయకులు పరకాల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని,మండల సమన్వయ కమిటీ సభ్యులు పెద్దబోయిన రవీందర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగరపు సాంబయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగరపు సాంబయ్య,మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు,మాజీ ఉపసర్పంచ్ కొమురవెల్లి సదానందం, ఈర్ల సాంబయ్య, శనిగరపు మల్లేష్,బోగి మల్లేష్, బండ అశోక, ధోరి శ్రీనివాస్, ఒనగోని చంద్రమౌళి, శనిగరపు రాజు, బైరగోని శ్రీనివాస్, రాజేందర్, రవీందర్, బచ్చన్, శనిగరపు సాంబయ్య, భిక్షపతి,నిగ్గుల రమేష్, కొత్తపెల్లి విఠల్, బండ సాంబయ్య,కొమురవెల్లి వీరేశం, మేరుగు కొమురయ్య, విష్ణు, మరియు కార్యకర్తలు అధిక సంఖ్య పాల్గొన్నారు.

## పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయించాలి..



**-త్వరలో బ్యాంక్ గ్యారంటీ అందజేస్తాం..**

**-అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కు వినతి పత్రం అందజేసిన పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లు...**

**వేములవాడ, నవంబర్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

జిల్లాలో ఖరీఫ్ సీజన్ 2024-25 ధాన్యం తమకు కేటాయించాలని పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో అదనపు కలెక్టర్ ను పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లు కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కేటాయించే ధాన్యానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీ త్వరలోనే అందజేస్తామని తెలిపారు. తమకు కేటాయించే ధాన్యానికి మాత్రమే బ్యాంక్ గ్యారంటీ ఇస్తామని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల ద్వారా పాత గన్ని బ్యాగుల్లో ధాన్యం పంపాలని, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇచ్చే బియ్యానికి సరిపడా కొత్త గన్ని బ్యాగులు ఇవ్వాలని, తమకు సన్న ధాన్యం కేటాయించవద్దని కోరారు. 2023-24 రబీ సీజన్ నిల్వల ప్రాతిపదికన పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలని అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పారా బాయిల్డ్ రైస్ మిల్లుల సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## గురుకులాలకు సొంత నిర్మాణానికి అవసరమైన సొంత స్థలాలను గుర్తించాలి




**-ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 5( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నడుస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని గురుకులాలకు కూడా అద్దె భవనాల్లో నడుస్తున్నాయి గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నుంచి ఇప్పటివరకు అద్దె భవనాల నడుస్తున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించడానికి అవసరమైన స్థలాలను అన్వేషణ కూడా ఇప్పటివరకు జరపటం లేదు ఈ రకమైన చర్యల ద్వారా పడుతున్నారు విద్యార్థులు సౌకర్యాలు లేమితో ఇబ్బంది పడుతున్నారని 10ఏళ్ళ కలలం లో విద్యార్థులు మానసికంగా గాని శారీరికంగా గాని అభివృద్ధి అవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి పాఠశాల వాతావరణం ఎంతగానో సహాయ పడుతుంది అని కానీ అవసరమైన పరిస్థితి అద్దె భవనాల్లో లేకపోవడ తో విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు అదేవిధంగా బాత్రూంలో మరుగుదొడ్లు అనేకమైనవీ గృహ నిర్మాణానికి లేదా ఇతర అవసరాల రీత్యా మాత్రమే ఏర్పాటు చేసుకున్నా భవనాల్లో పాఠశాలలు కళాశాలలు నడపటంతో విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులు తల ఎత్తుతాయి కావున కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ రకమైన చర్యలను గురుకులాలకు అవసరమైన సొంత భవనాలను ఇచ్చేదానిలో చొరవ చూపించాలి అందుకు అవసరమైన స్థలాల అన్వేషణలో ప్రభుత్వ నిబంధనలు ఏమన్నా అడ్డం వస్తే వాటిని సవరణ చేసైనా స్థలాలను కేటాయించె దానికోసం చూడాలని గతంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించటానికి స్థలాలు లేక ఊరు బయట ఇల్లులు నిర్మించారు కానీ పాఠశాలలు ఎక్కడ నిర్మిస్తారో అర్థం కాని పరిస్థితి అదేవిధంగా మోడల్ రెసిడెన్ సెల్లు సెమి రెసిడెన్షియల్ కోసం 25 నుంచి 30 ఎకరాల్లో స్టార్ట్ చేస్తామని చెబూతు వున్నారు కానీ ఇప్పటివరకు సొంత భవనాలు లేకుండా అద్దె భవనాలు నడుస్తున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి విధంగా చొరవ చూపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వారక అజిత అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు రాజు కమల్ జీవన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ఆధ్వర్యములో జరగబోవు రాష్ట్ర కార్యవర్గ సవేశానికి జర్నలిస్టు లకు ఆహ్వానం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 5 మన వార్తా ప్రతినిధి )**

ముఖ్య అతిధులుగా ఢిల్లీ నుండి ఎన్ యూ జే ఐ యూనియన్ జాతీయ అధ్యక్షులు రాస్ బిహారీ మరియు రాష్ట్ర నాయకులు హాజరు అవుతారు.రాష్ట్ర కార్యవర్గ సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్ల కొత్తగూడెం లో జరుగును.ది 11/11/2024 ఉదయం 10.30 గంటలకి సోమవారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ కి అనుబంధ సంస్థ గా వున్న నేషనల్ యూనియన్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యములో జరుపుటకు ఈ సవేశాన్ని ఏర్పాటు చేయనైనది.ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన జాతీయ అధ్యక్షులు ఎప్పటి నుండో కీలకంగా వున్న జర్నలిస్టుల పలు సమస్యలపై ప్రసంగించేదరు.ఈ మధ్య కాలంలో తెలంగాణ హై కోర్ట్ జర్నలిస్టులపై గత ప్రభుత్వం తీసుకొచ్చిన 239 జీవో నెంబర్ నీ రద్దు చేసిన విషయం అందరికి విదితమే దీనిపై వివరణ,హెల్త్ కార్డులు జారీ విషయములో వివరణ. 2,ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకి అక్రిటీడేషన్ కార్డులు ఇవ్వాలని చర్చ.,ఇండ్ల స్థలాలు గూర్చి వివరణ, కొన్ని యూనియన్ లు సొసైటీలు పెట్టి జర్నలిస్టులను అయోమయానికి గురిచేస్తున్న సంఘటనలపై వివరణ, ప్రతి జర్నలిస్టు కి జివిత భీమ విషయములో కీలకమైన సమాచారం, రిటైర్డ్ జర్నలిస్టులకి 15,000 వెలు పెన్షన్,రాష్ట్రములో యూ ట్యూబ్ చానెల్ లపై చర్చ గోష్టి.రాష్ట్రములో ప్రతి జిల్లాకి ఒక నూతన జర్నలిస్టు భవనం ఏర్పాటు. జర్నలిస్టులపై అక్రమ కేసులు దాడులపై అవగాహన కల్పిస్తూ ఒక ప్రత్యేకమైన కమిషన్ ఏర్పాటు చేయాలని నివేదిక.ఇలా రకరకాల పలు సమస్యల పై సమావేశం వుంటుంది, కావున ప్రతి జిల్ల నుండి మన యూనియన్ సభ్యులు.కొత్త వారు కూడా హాజరై ఈ సమావేశాన్ని అన్ని జిల్లాల జర్నలిస్టు లు పాల్గొని విజయ వంతం చేస్తారని ఆశిస్తున్నాను.

## కులగణన దేశంలోనే చారిత్రాత్మకం సర్వేను ప్రజలంతా విజయవంతం చేయాలి



**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు...**

**కరీంనగర్ నవంబర్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఈనెల 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని, ఈ సర్వే దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఈ సర్వేను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకే ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని తెలిపారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని, ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలోని సంపదను అన్ని వర్గాలకు సమానంగా పంచాలన్నదే రాహుల్ గాంధీ సిద్ధాంతమని, అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతున్నదని చెప్పారు.

తెలంగాణలో నిర్వహిస్తున్న కుల గణన దేశంలోనే రోల్ మోడల్ గా నిలవబోతున్నదని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దశాబ్దాల ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలుగా జన గణన చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన నిర్వహిస్తుండడంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్వే తో సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమన్యాయం, సమాన హక్కులు లభిస్తాయని, ఏ ఒక్కరికీ నష్టం కలుగకుండా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఊరూరా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందించాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి



**నిజాంపేట్, నవంబర్ 5 (మన వార్త ప్రతినిధి రాజు)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 33 వ డివిజన్ రాజీవ్ గృహకల్ప మదర్ తెరిసా నందు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు యొక్క (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్) ప్రత్యేక అభివృద్ధి నిధులు ద్వారా సిసి రోడ్డు శాంక్షన్ అయినందున కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మరియు ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, మామిళ్ళపల్లి శ్రీనివాసరావు, వర్మ రాజు, బాలకృష్ణ, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, రామచంద్రనాయక్, గౌస్,పితాని శ్రీనివాసరావు, నర్సింగ్ రావు, నాగభూషణం, కిషోర్, రామనాయుడు, రానా, కొండలు, అంజర్, సుధాకర్, జ్యోతి, రాధా, దేవి, సరిత రెడ్డి, సత్యవతి, రమ, వరలక్ష్మి, చిన్ని, మార్తమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు .

## కుల గణన సర్వేలో కార్యకర్తలు భాగస్వాములు కావాలి



**-కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు..**

**శంకరపట్నం,నవంబర్ 05(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఆరో తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన సర్వే లో ప్రజలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా భాగస్వాములు కావాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు,మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, లోకసభలో కాంగ్రెస్ పక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కుల గణనను చేపడుతున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. 6వ తేదీ నుంచి ఈ నెలాఖరు వరకు నిర్వహించనున్న ఈ సర్వే కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే ప్రభుత్వం పూర్తి చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సామాజిక,ఆర్థిక, విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాలపై నిర్వహించనున్న సమగ్ర సర్వే వల్ల ప్రజానీకానికి మరింత మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.ఎవరికీ అన్యాయం జరుగదని,సమన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ,మండల, జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారుల పర్యవేక్షణలో ప్రతి ఇంటి నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తారని తెలిపారు.సర్వే అధికారుల ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని,సమగ్ర సమాచారాన్ని నమోదు చేయించాలని,తప్పుడు సమాచారం ఇవ్వొద్దని ఆయన కోరారు. సమాచార సేకరణ నిమిత్తం ఇల్లిళ్లు తిరిగేందుకు వచ్చే సర్వే అధికారులకు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సహకరించి ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.

## ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కొత్తపెల్లి విద్యార్థి ఎంపిక



**గంభీరావుపేట నవంబర్ 5 మన వార్త ప్రతినిధి**

కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 ఇయర్స్ బాయ్స్ కబడ్డీ టోర్నమెంట్ హుజురాబాద్ లో నిర్వహించడం జరిగింది. దీనిలో రాజన్న సిరిసిల్ల కబడ్డీ టీం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించడం జరిగింది. రాజన్న సిరిసిల్ల టీం లో జడ్.పి.హెచ్.ఎస్ కొత్తపల్లి విద్యార్థి ఏ శశిధర్ నైన్త్ క్లాస్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల పిడి భాను గారు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కొత్తపెల్లి స్కూల్ హెడ్మాస్టర్ వెంకట రామారావు సార్ మరియు ఉపాధ్యాయ బృందం కోచ్ భాను ని మరియు క్రీడాకారుడు శశిధర్ ను అభినందించడం జరిగింది. ఈనెల 7 నుండి 9 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ప్రాతినిధ్య వహించనున్నాడు. విద్యార్థి తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయ బృందం క్రీడాకారునికి మరియు కోచ్ కి అభినందనలు తెలిపి రాష్ట్రస్థాయి క్రీడలలో అద్భుతంగా రాణించాలని కోరారు.

## సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలని సిపిఐ తెలంగాణ రైతు సంఘం డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 5 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సిపిఐ ,తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పత్తి పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ) ద్వారా పత్తి కొనుగోలు చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు. భాగం హేమంత్ రావు పోటు ప్రసాద్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మహమ్మద్ మౌలానా రాష్ట్ర సమితి సభ్యులు జమ్ములు జితేందర్ రెడ్డి యర్రాబాబు. రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దొండపాటి రమేష్ కొండపర్తి గోవిందరావు.జిల్లా కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బెల్టులు గుర్తింపు కార్డులు పంపిణీ



**శంకరపట్నం,నవంబర్ 05(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు బెల్టులు గుర్తింపు కార్డులు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ తెలిపారు. మండలంలోని గద్దపాక గ్రామానికి చెందిన ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ భూమ సంపత్ సహకారంతో పాఠశాలలోని 45 మంది విద్యార్థిని విద్యార్థులకు రూ..5 వేల విలువగల బెల్టులు గుర్తింపు కార్డులు అందజేశారు. జిల్లా కలెక్టర్ స్ఫూర్తితో జిల్లా విద్యాధికారి ప్రోత్సాహంతో దాతల సహాయంతో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా దాత భూమ సంపత్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ దత్తత దేవాలయం మామిడిపల్లి శ్రీ సీతా రామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న



**-కేంద్ర హెూమ్ సహాయమంత్రి బండి సంజయ్..**

**వేములవాడ, నవంబర్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):** కేంద్ర హెూమ్ సహాయమంత్రి బండి సంజయ్ కి ఆలయ అర్చకుల స్వస్తి వేదమంత్రోత్సరణలతో స్వాగతం పలికినారు.స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు.ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ రాజేష్,ఏ ఈఓ బి శ్రీనివాస్ లతో పాటుగా బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ చెన్నమనేని వికాస్ లు ఉన్నారు.

## అఖిల భారత చిరుధాన్యాల నాలుగవ జాతీయ సదస్సు



**జహీరాబాద్, నవంబర్ 5 (మన వార్త):** డెక్కన్ డెవలప్మెంట్ సొసైటి అనుసంధాన అఖిల భారత చిరు ధాన్యాల చెల్లండ్ల సమాఖ్య ఆధ్వర్యంలో నాలుగవ జాతీయ సదస్సుని డిడియస్ కెవికె ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే మాణిక్ రావు, ఆటారీ జొన్ మాజీ డైరెక్టర్ స్వాతి తివారీ, డాక్టర్ షేఖ్, ఎన్ మీరా, నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్, కృష్ణ తేజా సంగారెడ్డి జిల్లా డిప్యూటీ మేనేజర్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయా రాష్ట్రాల 15 సంస్థల నుండి మహిళా రైతులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిడియస్ సంస్థాపకులు పివి సతీష్ చిత్ర పటం ముందు మౌనం పాటించారు. డిడియస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి దివ్య మాట్లాడుతూ సమాఖ్య లో చిరు ధాన్యాలు అంటే కేవలం ఒక పంట గానే చూడకుండా దాని ఆధారిత పంటల సరళీకరణ పద్ధతులు కూడా చాలా ముఖ్యమని భావిస్తామన్నారు. డాక్టర్ షేఖ్, ఎన్ మీరా లు మాట్లాడుతూ మర్చిపోయిన పంటల నుండి అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. మన దేశానికి అన్నీ విధాలుగా చిరుధాన్యాలు అనుకూలమైన పంటలని అన్నారు. ప్రభుత్వ సహకారంతో కోట్ల డబ్బు ఖర్చు పెట్టి నేడు వరిలో ఎట్లా పోషకాలు కలపాలని పరిశోధనలు చేస్తున్నారని అన్నారు. కానీ మనకి తరతరాలుగా ఉన్న జొన్నలను పక్కన పెట్టడం బాధాకరం అన్నారు. పరిశోధకులు, రాజకీయ నాయకులు ఈ చెల్లల కృషిని ఆహ్వానిస్తూ, చిరు ధాన్యాలు పండిచటం దండగ అనే పరిస్థితి నుండి చిరు ధాన్యాలు పండించటం పండుగ అనే పరిస్థితి తీసుకురావాలి అన్నారు. స్వాతి తివారీ, నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ దశాబ్దాలు వ్యవసాయం అంటే దిగుబడి పెంచటం గూర్చి మాట్లాడేవాళ్ళ మని, నేడు వాతావరణ మార్పిడి, పోషకాహార భద్రత కూడా ముఖ్యమని గుర్తించాలన్నారు. జొన్నలు లాంటి చిరు ధాన్యాలు ఎక్కువ కనిపించేవని, ఈ పంటలకి ఎటువంటి సహాయం లేకపోవటం వలన చాలా మంది పండించటం మానేశారని, పత్తి, వరికి ఎక్కువ ధర ఉందని రైతులు అటు వైపే మొగ్గు చూపుతున్నారని అన్నారు.

## సింగవరం పాఠశాలలో 8వ తరగతికి చెందిన సాహితీ అనే విద్యార్థిని రాష్ట్రస్థాయిలో జరిగే కబడ్డీ పోటీలకు ఎంపిక



**గంభీరావుపేట్ నవంబర్ 5 మన వార్త ప్రతినిధి**

సందర్భంగా ఉపాధ్యాయులు ఆమెకు అభినందనలు తెలియజేయడం జరిగింది. రేపు రాష్ట్రస్థాయిలో జరిగే కబడ్డీ పోటీలలో పాల్గొనే ఆమెకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ప్రెసిడెంట్ లయన్ కోట సతీష్ కుమార్ గారు, లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ పయ్యావుల రామచంద్రం చేతుల మీదుగా స్పోర్ట్స్ షూస్, స్పోర్ట్స్ డ్రెస్, స్పోర్ట్స్ బ్యాగ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంభీరావుపేట్ లయన్స్ క్లబ్ బాధ్యులు పాలోజి నారాయణ, ప్రధానోపాధ్యాయులు శీలం సోమయ్య, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## గంభీరావుపేట మండల పరిధిలో పలు గ్రామాల వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**గంభీరావుపేట్ మండలం నవంబర్ 5 మన వార్త ప్రతినిధి**

పరిసర గ్రామాల్లో, శ్రీ గాధ రాజుపేట మరియు ముచ్చర్ల గ్రామాలలో కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ కమిటీ పాక్స్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి మరియు డైరెక్టర్లు జిల్లా ఉపాధ్యక్షులు కొమరిశెట్టి తిరుపతి గ్రామ శాఖ అధ్యక్షులు ప్రారంభోత్సవం చేయడం జరిగింది, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూరైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లకు వడ్లు అమ్ముకొని సరైన మద్దతు ధరలు పొందాలని రైతులను కోరారు, తూకం విషయంలో ఒక బస్తాకు 40 కిలోల 600 గ్రాములు వేయబడును అని వారన్నారు, కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని రకాల వసతులను ఏర్పాట్లు ఉంటాయని మరియు సన్న వడ్లకు 500 రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బోనస్ గా ప్రకటించారు కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు, మరియు రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా కల్పించారు,అదేవిధంగా రైతులను దళారులు గాని మిల్లర్లు గాని మరియు ఇతర రాజకీయ నాయకులు గాని మోసాలు చేసే ప్రయత్నం చేస్తే వారిపై కఠినమైన చర్యలు చేపడతామని ఘాటుగా హెచ్చరిస్తూ వాక్యాన్నించారు, ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గానికి శాలువాతో సన్మానించారు , సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో డైరెక్టర్లు లక్ష్మణరావు, రాజారాం రెడ్డి, అల్లె రాజాం, గెరుగంటి రాజనర్స, యండి అజాం పాక్స్ డైరెక్టర్ భగవంత రావు, సీఈఓ రాజం, మరియు కార్యవర్గం మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజు గౌడ్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ (గౌరీ) శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు వంగ రాఘవేంద్ర రెడ్డి గాడిచర్ల శ్రీనివాస్ ఆవునూరి లక్ష్మయ్య గుమ్మి రాజం ఆవునూరి రమేష్ బి రామయ్య ఒలాద్రి సురేందర్ రెడ్డి నర్మల లచ్చయ్య మేత నర్సింలు కల్వకుంట్ల వెంకట్రావు వేముల గంగ గౌడ్ దినవేణి పరుశరాములు పల్లె దేవయ్య మరియు హమాలిలు రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


## వక్ఫ్ బోర్డు పేరుతో రిజిస్ట్రేషన్లు ఆపడం సరికాదు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి



**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..**

**కుత్బుల్లాపూర్,నవంబర్,05,(మన వార్త)**పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ అశోక్ మరియు పద్మా నగర్ ఫేస్ -2, గణేష్ నగర్ సంక్షేమ సంఘాల సభ్యులతో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ " సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా పద్మా నగర్ ఫేస్ -2 లో వక్ఫ్ బోర్డ్ పేరుతో పైసా పైసా కూడా బెట్టి కొంటున్న స్థలాలకు, అపార్ట్మెంట్లకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలుపుదల చేయడం సరికాదని ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వెంటనే పునఃప్రారంభించాలన్నారు. వక్ఫ్ బోర్డు సమస్యతో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఆర్, డిఐజి లతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వెంటనే పునః ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పద్మా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తి రెడ్డి, గణేష్ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు దుర్గారావు మరియు పద్మా నగర్ ఫేస్ -2, గణేష్ నగర్ వాసులు సతీష్ రెడ్డి, సత్యం, ఓబుల్ రెడ్డి, అప్పారావు, రామారావు, సత్యనారాయణ, ప్రసాద్, వెంకట్ రావు, ప్రకాష్, రంగారావు, రాజేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చింతల్ లో నాయకులు, అభిమానులు, కార్యకర్తల మధ్య కుత్బుల్లాపూర్ మాజీ చైర్మన్



**-కె.ఎం. పాండు 6వ వర్ధంతి కార్యక్రమం...**

**కుత్బుల్లాపూర్,నవంబర్,05,(మన వార్త)**చింతల్ ప్రధాన రహదారి పాండు మార్గ్ లో కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత "కె.ఎం.పాండు" 6వ వర్ధంతి సందర్భంగా కె.ఎం.పాండు విగ్రహానికి వారి తనయుడు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సంధర్బంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత కె.ఎం.పాండు వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం – విద్యతోనే అసమానతలను తొలగించవచ్చని నమ్మిన గొప్ప సంఘసంస్కర్త దివంగత నేత కె.ఎం.పాండు అని అన్నారు. కుల, మత, ప్రాంతాలకతీతంగా జాతీయ సమైక్యత, దేశ రక్షణ కోసం 1965లోనే జాతీయ రక్షణ నిధికి విరాళాలను అందించిన మహా నేత అని అన్నారు. యువ కార్మిక నాయకుడిగా కార్మిక, కర్షక వర్గాల పక్షాన సేవిల్లా నగరంలో జరిగిన మహాసభలకు హాజరై కార్మికుల బాధలను ప్రపంచానికి చాటిన కార్మిక పక్షపాతి అని అన్నారు. కుత్బుల్లాపూర్ లోని ఎంతోమంది నాయకులకు రాజకీయ ఓనమాలు నేర్పిన రాజకీయ దురందరుడు పాండు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు నరేందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్



**నవంబర్ 5 మన వార్త ప్రతి నిధి**
తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు గుజ్జుల మహేష్ ఈరోజు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు నరేందర్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా వెళ్లి కలవడం జరిగింది. నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తమ వంతు కృషి చేసి తలకొండపల్లి లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం పాటుపడ్డ తలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తలకొండపల్లి గుజ్జుల మహేష్ ను శాలువాతో సన్మానించడం జరిగింది.

## లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ క్యాంప్..



**వేములవాడ టౌన్ నవంబర్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోని లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటకం శ్రీనివాస్ నేత్రుత్వంలో ఉదయం ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో వాకర్స్ కీ, పట్టణ వాసులకి డయాబెటిక్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఇందులో 80 మందికి డయాబెటిక్ పరీక్ష లు నిర్వహించగా ముగ్గురికి షుగర్ నిర్ధారణ అయింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటిస్తూ యోగా, వ్యాయామం, వంటి శారీరక సామర్థ్యాలు పెంపొందించుకునేలా చూసుకోవాలని వ్యాధి బారిన పడకుండా మంచి ఆహార నియమాలను పాటించాలని అందరికీ సేవ చేయడమే మా లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ధ్యేయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీనివాస్ కోశాధికారి వరాల వెంకటకృష్ణ మాజీ అధ్యక్షులు సామ వీర రమణ మారం కుమార్ పాల్గొనడం జరిగింది.

## వెన్నేపల్లి లో దివ్యంగులకు ఉచిత బస్ పాస్ పంపిణీ



**సైదాపూర్ నవంబర్ 05 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్కేపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో మంగళవారం రోజున మ్యాకల రాజు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా వచ్చిన హుజురాబాద్ డిఎమ్ చేతులమీదుగా దివ్యంగులకి ఉచిత బస్ పాస్ లు పంపిణీ చేశారు, ముఖ్యఅతిథిగా వచ్చిన హుజురాబాద్ డిఎమ్ కు శాలువాతో సన్మానించారు. అనంతరం హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ దివ్యంగులు ఆర్టీసీ ఉచిత బస్ పాస్లు వినియోగించుకోవాలి.ఆర్టిసి బస్సులో ప్రయాణం సురక్షితం అని,ఆర్టీసీ బస్సులో ప్రయాణించడం వల్ల తక్కువ ఖర్చుతో ప్రయాణం చేయవచ్చునని, ట్రాఫిక్ సమస్యను నియంత్రించడం,పర్యావరణం కాలుష్యం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోపశువైద్యులు విజేందర్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్,ఆర్టీసీ సిబ్బంది సాయి చరణ్,హరీష్, కొత్త మల్లారెడ్డి, గ్రామ పంచాయితీ కారోబార్ గడ్డం రమేష్ ,దివ్యాంగులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ వ్యాపారంపై కఠిన చర్యలు

**-డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి..**

**జహీరాబాద్, నవంబర్ 5 ( మన వార్త):** అక్రమ గంజాయి వ్యాపారం పై కఠిన చర్యలు ఉంటాయని జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధి శేఖపూర్ తండాలో ఇంటింటిని జహీరాబాద్ డిఎస్పీ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా అక్రమ గంజాయి వ్యాపారం చేసేవారు శేఖపూరు తండాలో ఉన్నట్లు నమ్మదగిన సమాచారం ఉందని, గతంలో కొందరిని గంజాయి కేసులో కేసులు కూడా చేశామన్నారు. వీరు స్థానికంగా కాకుండా, ఇతర ప్రాంతాలలో గంజాయి వ్యాపారం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి అక్రమ గంజాయి వ్యాపారులతో ప్రభుత్వం ఇబ్బందులు పడుతుందని, అందులో భాగంగా అక్రమ వ్యాపారులకు అరికట్టే దిశగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లా పోలీసు సిబ్బంది సహకారంతో తండాలో తనిఖీలు చేస్తున్నామని అన్నారు. కొందరి నిందితులపై కేసులు వేశామని, సరైన ధ్రువ పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశామని డిఎస్పీ తెలిపారు. ఈ తనిఖీలు చేసిన వారిలో జహీరాబాద్ పట్టణ, గ్రామీణ సిఐ లతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారని పేర్కొన్నారు.

## సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం...



**మహమ్మదాబాద్. నవంబర్ 05.( మన వార్త ప్రతినిధి) :**
సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం అని రిటైర్డ్ జిల్లా విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో అక్టోబర్ 2 గాంధీ జయంతి నుండి 100 రోజులపాటు 1000 కిలోమీటర్లు బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహమ్మదాబాద్ మండలంలో పాదయాత్ర నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాల వేశారు. ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, ప్రకృతి పర్యావరణం, జీవవైవిద్యాన్ని కాపాడాలని, స్వదేశీ వైద్య విధానాన్ని ప్రోత్సహించాలని, అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్, అనంతయ్య గుప్తా, వేణు గౌడ్, గోపాల్, మన్సూర్, మక్బూల్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో గీత కార్మికుడు మృతి

**శంకరపట్నం,నవంబర్ 05(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**గుండెపోటుతో ఓ గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఈత కల్లు గుత్తేదార్ కింద ఈతకల్లు గీయడానికి వచ్చిన కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన రాజా గౌడ్(65) మంగళవారం మధ్యాహ్నం ఈత కల్లు గీసే క్రమంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.అంబులెన్స్ లో మృతదేహాన్ని వారి స్వగ్రామానికి తరలించారు.

## చెస్ అండర్ 17విభాగంలోఉమ్మడి జిల్లా స్థాయికి శ్రీ చైతన్య విద్యార్థుల ఎంపిక




**వేములవాడ నవంబర్ 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
సిరిసిల్ల పట్టణంలోని మినీ స్టేడియంలో సోమవారం జరిగిన. ఎస్ జి ఎఫ్. లో భాగంగా నిర్వహించినా చెస్ ఆటలా పోటీలలోవేములవాడ పట్టణానికి చెందిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు అండర్ 17 బాలికల విభాగంలో మొదటి బహుమతి పి. సాత్విక 8వ తరగతి తృతీయ బహుమతి జి.నికిత 9వ తరగతి ఉమ్మడి జిల్లా స్థాయికిఎంపిక కావడం జరిగిందని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం ముద్రకోల రాజు గారు ప్రిన్సిపల్ సుదీష్ కుమారి గారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీన్ అంజయ్య పి ఈ టి.లు సుధాకర్, మారుతీ ఏవో,సుధీర్ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## ఉపాధి హామీ నిధులు స్వాహా చేసిన మాజీ సర్పంచ్ ముత్యాల రమణారెడ్డి



**సైదాపూర్ నవంబర్:5 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఆకునూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ పదవిలో ఉన్నప్పుడు ముత్యాల రమణారెడ్డి ఈజీఎస్ నిధులను అడ్వాన్స్ గా తీసుకొని స్వాహా చేశాడు అని ఆకునూరు గ్రామానికి చెందిన రావుల రాజిరెడ్డి సమాచార చట్టం ద్వారా సమాచారం తీసుకొని నిధులను అడ్వాన్సా తీసుకొని గ్రామపంచాయతీలో జమ చేయలేదని పై నిధులు దుర్వినియోగం చేశారని కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం రోజున ఆకునూరు గ్రామపంచాయతీ లో అధికారుల ఆధ్వర్యంలో విచారణ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో యాదగిరి మాట్లాడుతూ 2021 సంవత్సరం లో రమణ రెడ్డి సర్పంచ్ పదవిలో ఉన్నప్పుడు (2,12,652)రెండు లక్షల పన్నెండువేల ఆరువందల యాభై రెండు రూపాయలు మరియు అదే సంవత్సరం లో 70,693 రూపాయలు ముత్యాల రమణారెడ్డి వాడుకోవడం జరిగింది అని ఇప్పటికి కూడా తీసుకున్న నిధులు జమ చేయలేదని విచారణ తేలింది అయినప్పటికీ పూర్తి విచారణ జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని తెలిపారు డ్రా చేసిన నిధులను రమణారెడ్డి నుండి రికవరీ చేస్తామని తెలిపారు.విచారన సందర్భంగా ఎంపీ ఓ బసిరొద్దీన్. ఏపీవో రాణి. టి ఏ అశోక్ , పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి రావుల రాజిరెడ్డి పాల్గొన్నారు.

## సమాజానికి రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టుల రూపొందించాలి భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 5 (మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈనెల 18 19 20 తేదీలలో అన్నపురెడ్డిపల్లిలో జరిగే జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థిని విద్యార్థులు సమాజానికి, రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టులురూపొందించేటట్లుగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శన పై జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులకు పాత కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ వైజ్ఞానిక ప్రదర్శన కేవలం అలంకరణ కోసం కాకుండా దాని ద్వారా విద్యార్థులు గుణాత్మకమైన వ్యవసాయ వేత్తలుగా, శాస్త్రవేత్తలుగా తయారయ్యేటట్లుగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి మంచి ప్రాజెక్టుల రూపొందించాలని సూచించారు.వైజ్ఞానిక ప్రదర్శనలోని ఉప అంశాలైన ఆహారం ఆరోగ్యం పరిశుభ్రత, గణిత నమూనాలు, వ్యర్థాల నిర్వహణ, వనరుల నిర్వహణ, సహజ వ్యవసాయం, రవాణా మరియు సమాచార వ్యవస్థ, విపత్తు నిర్వహణ అనే అంశాలను వివరిస్తూ వాటిలో ఎటువంటి ప్రాజెక్టులు రూపకల్పన చేయవచ్చు అనే అంశాలను విశదీకరించారు.అంతేగాక జిల్లాలో ప్రత్యేకంగా చేపట్టిన మునగ సాగు, వర్షపునీటి గుంటల తయారీ, అలాగే సాంప్రదాయ నిర్మాణ పద్ధతులు వంటి వాటి గురించి వివరిస్తూ వీటిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆలోచనత్మకమైన ప్రాజెక్టులను తయారుచేసి విద్యార్థిని విద్యార్థులను భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదిగేటట్లుగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజ శేఖర్, జిల్లా సైన్స్ అధికారి ఎస్. చలపతి రాజు, రిసోర్స్ పర్సన్ లు సంపత్ కుమార్, చంద్రశేఖర్, తో పాటు జిల్లాలోని అన్ని పాఠశాలల నుండి సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత కూన శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో రాహుల్ గాంధీ ఘనంగా స్వాగతం పలికిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ శ్రేణులు



**కుత్బుల్లాపూర్,నవంబర్,05,(మన వార్త), ప్రతినిధి,గట్ల బిబికాంత్**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణనను అభినందిస్తూ ప్రజాప్రతినిధులు, కుల సంఘాల మేధావులతో బోయిన్పల్లి లోని గాంధీయన్ ఐడియాలజీ సెంటర్ లో నిర్వహించిన సదస్సుకు హాజరైన ఏఐసీసీ అగ్రనేత గౌరవ శ్రీ రాహుల్ గాంధీ స్వాగతం పలికేందుకు...మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి గాజులరామారం 125 డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బోయిన్ పల్లి లోని శ్రీలత గార్డెన్ కు చెరుకున్న రాహుల్ గాంధీ ఘన స్వాగతం పలకడం జరిగింది. రాహుల్ గాంధీ అందరికీ అభివాదం చేస్తూ ముందుకు వెళ్లారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనను చేపడుతూ.. దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని కూన శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆకాంక్షలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. పేద వర్గాలకు సామాజిక న్యాయం అందించే దిశగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ ఆగం పాండు, ఏనుగుల శ్రీనివాసరెడ్డి, ఎం.రాము గౌడ్, ఐఎన్టీయూసీ స్టేట్ ప్రెసిడెంట్ గుంజ శ్రీనివాస్, దాబా శీను, ఓరుగంటి కృష్ణ గౌడ్, రషీద్ బేగ్, మహమ్మద్ ఖాజా భాయ్, జాహింగిర్ బాయ్, సిహెచ్.బుచ్చిరెడ్డి, బాలప్ప, ఐలయ్య గౌడ్, బేకు శ్రీను, శ్రీకాంత్ రెడ్డి, రషీద్ భాయ్,, పాల రవి,చాంద్ భాషా, సంతోష్, నర్సింగరావు, గంగారం, లాల్ మహమ్మద్, రమణా, పుల్లం రాజు, డాన్ శీను, నారాయణ బండారు, హరినాయక్, తోకల శ్రీనివాస్, చోటు, మక్బుల్ బాయ్, జాహింగిర్ , జనార్దన్ పాల రవి , చక్రిలతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటస్వామిని పరామర్శించిన సీ,పీ,ఐ,ఎం, ఎల్ నాయకులు



**శంకరపట్నం,నవంబర్ 05(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరిమి వెంకటస్వామి ఇటీవల గాయపడగా మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ లేనినిస్టు నాయకులు పరామర్శించారు.వెంకటస్వామి ఎడమ కాలు శిలా మండలం వద్ద కాలు విరగడంతో విషయం తెలుసుకున్న నాయకులు హుస్నాబాద్ మండలం కపూర్ నాయక్ తాండ మాజీ సర్పంచ్ , ఐ,పి,వైఎల్, రాష్ట్ర కార్యదర్శి బానోత్ సంతోష్ నాయక్,తెలంగాణ రైతు కూలీ సంగం జిల్లా కార్యదర్శి దేవునూరి భాస్కర్ లు ఆయన సొంత స్వగ్రామమైన తాడికల్ వచ్చి ఆయనను పరామర్శించారు.యోగా క్షేమాలు తెలుసుకుని ఆయన క్షేమంగా ఉండాలని ఆకాక్షించారు.సంఘటన జరిగిన తీరు తెన్నులను వెంకటస్వామి వారికి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, వెంకటస్వామికి కాలుకు గాయం అవ్వడం చాలా బాధాకరమన్నారు.

## రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు..



**వేములవాడ, నవంబర్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
కార్తీక మాసం సందర్భంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు తేది: 02-11-2024 శనివారం నుండి తేది: 01-12-2024 ఆదివారం వరకు సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా ఈరోజు రాజన్న ఆలయ కళావేదిక ప్రాంగణంలో ఏఈఓ లు బి.శ్రీనివాస్ మరియు శ్రవణ్ కుమార్ లు జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రాంభించారు, ఈ నేపథ్యంలో శ్రీ మంటప హనుమాన్ భజన మండలి వారిచే భక్తి భజన నిర్వహించారు. సామూహిక కార్తీక దీపోత్సవంరాజన్న ఆలయంలోసామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంనుసుహాసినీలచే సా? 6:00 గం.ఎల నుండి రాత్రి? 8:00 గం?ల వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నెమలికొండ రాజు, ధూమల నాగరాజు, తమ్మల వెంకన్న ,ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## జాతీయ సెమినార్ వాల్ పోస్టర్ల విడుదల



**శాయంపేట (మన వార్త నవంబర్ 05)** శాయంపేట మండలం వసంతాపూర్ గ్రామంలో ప్రస్తుత రాజకీయాలు కార్పొరేట్ శక్తుల ప్రమాదం అనే అంశంపై వామపక్ష కమ్యూనిస్టుల కర్తవ్యం ఈనెల ఏడవ తారీఖున జరిగే జాతీయ సెమినార్ను సంబంధించిన వాల్ పోస్టర్ను ఎం సి పి ఐ యు మండల కార్యదర్శి ఎండి ఉస్మాన్ ఆధ్వర్యంలో వసంతాపూర్ గ్రామంలో విడుదల చేయనైనది. ఈ సందర్భంగా ఉస్మాన్ మాట్లాడుతూ ఈనెల ఏడవ తారీఖున జాతీయ సెమినార్ హైదరాబాదులోని బాగ్ లింగంపల్లి సుందరయ్య భవన్లో జరుగుతుంది. కావున కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు ఎండి అశ్రఫ్. మోగిడే రాజేందర్. లడే కిషన్. జవ్వాజి నరసయ్య. గట్ల రాజిరెడ్డి. ఎండి సర్దార్. మోకిడే భుజంగారావు. మురహరి సురేషు తదితరులు పాల్గొన్నారు.

## తనుగులలో కొనుగోలు కేంద్రం ప్రారంభం..



**జమ్మికుంట, నవంబర్ 05( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలతనుగుల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తనుగుల సహకార సంఘం ఆధ్వర్యంలో పోల్సాని వెంకటేశ్వరరావు, తాసిల్దార్ రమేష్ బాబు సహకార సంఘం పాలకవర్గ సభ్యులతో కలిసి కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు రామచంద్రం, వెంకట్ రావు,సంపత్, తిరుపతి రాజనర్సు, సంపత్ మాజీ ఎంపీటీసీలు,రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా నాగుల చవితి వేడుకలు



**శాయంపేట (మన వార్త నవంబర్ 05)**శాయంపేట మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో ఉన్న శ్రీ నాగేంద్ర స్వామి గుడిలో నాగుల చవితి వేడుకలు వైభవంగా నిర్వహించినారు. కార్తీక మాసం పురస్కరించుకొని మంగళవారం ఉదయం అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి నాగదేవతల విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి రాజమణి దంపతులు పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేసినారు. భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసి భక్తిశ్రద్ధలతో నాగదేవతలను తమ కోరికలు నెరవేర్చాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో భాషని రమేష్, ధనలక్ష్మి, గణేష్,చంద్రమౌళి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు



**గజ్వేల్ నవంబర్ 05(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మంగళవారం సబ్ జూనియర్ బాల బాలికల నెట్ బాల్ ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపికలు స్థానిక ప్రజ్ఞాపూర్ లోని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ స్కూల్ లో నిర్వహించడం జరిగింది, నెట్ బాల్ ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్, మరియు వైస్ ప్రెసిడెంట్ విజయ రేఖ మాట్లాడుతూ ఇ ఎంపికలకు వివిధ పాఠశాలల నుండి 200 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది ఎంపికైన క్రీడాకారులు ఈనెల 8 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు నిర్మల్ జిల్లా లో ని ఎన్టీఆర్ స్టేడియం లో జరిగే 7 వ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలో పాల్గొంటారని తెలియజేయడం జరిగింది. ఇ ఎంపికలకు పి ఇ టీ లుకే. జ్యోతి, కిరణ్, సందీప్, ప్రశాంత్, వెంకటేశ్వర్లు, పావని, అజెయ్, పాల్గొన్నారు.

## రైల్వే పెన్షనర్ల కు సేవ కేంద్రం ఏర్పాటు..



**జమ్మికుంట, నవంబర్ 05(మన వార్త ప్రతినిధి):**ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట శాఖ యందు రైల్వే పెన్షనర్ల కొరకు లైఫ్ సర్టిఫికెట్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట శాఖ అధ్యక్షులు దాసరి రాజేశ్వర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లైఫ్ సర్టిఫికెట్ ప్రచారం 3.0 ప్రెస్ "అదేంటికేషన్ టెక్నాలజీ ప్రమోషన్" లో భాగంగా జమ్మికుంట రైల్వే స్టేషన్ ఆవరణలోని పెన్షనర్స్ కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్ నమోదు కార్యక్రమం సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్క రైల్వే విశ్రాంత ఉద్యోగికి తమ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు బ్యాంకులోకి వెళ్లి ఇబ్బందులు పడకుండా నేరుగా కార్యాలయానికి వస్తే వేలిముద్రలు స్వీకరించి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేస్తామని, ఒకవేళ వేలిముద్రలు పడని వారికి మాన్యువల్ గా రాసి బ్యాంకులకు పంపిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా 96 సంవత్సరాల వయసు గల మాణిక్యాలరావు కు, 83 సంవత్సరాలు గల విద్యాసాగర్ కు లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేశామని తెలిపారు. నవంబర్ 30 లోపు ప్రతి ఒక్క రిటైర్డ్ రైల్వే ఉద్యోగి లైఫ్ సర్టిఫికెట్ బ్యాంకులలో సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షులు దాసరి రాజేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి వెంకటస్వామి, సెక్రటరీ మొయినుద్దీన్, మల్లేశం, ట్రెజరర్ విద్యాసాగర్, జాయింట్ ట్రెజరర్ ఖాదర్ ఖాన్, పరశురాములు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ అందజేసిన



**-మాజీ ఎంపిటిసి జ్యోతి స్వామి...**
**గజ్వేల్ నవంబర్ 05, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గురు గ్రామంలో మంగళవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ. చేయడం జరిగింది గ్రామానికి చెందిన నీరుడి హంసవ్వ w/o సత్తయ్య 13,500/-రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులును అందజేసిన మాజీ ఎంపీటీసీ జ్యోతి స్వామి ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ ఉప సర్పంచ్ గొల్ల స్వామి, గ్రామ టిఆర్ఎస్ ప్రెసిడెంట్ ఎర్రవల్లి నరేష్ గౌడ్,టిఆర్ఎస్ నాయకులు పురం ఆంజనేయులు,జీడిపల్లి నారంరెడ్డి, పురం అనిల్,మల్లం సురేందర్,నిరుడి రాములు, సత్తయ్య , శెట్టి స్వామి,గొడుగు రాజు ,కూరాకుల శ్రీను కుమ్మరి కిష్టయ్య,మాసంపల్లి ఆంజనేయులు, జీడిపల్లి రాజు, శమంతుల సతయ్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మన వార్త కథనానికి స్పందన అంగన్వాడి కేంద్రానికి కరెంటు.కుర్చీలు ఫ్యాన్ సమకూర్చిన



**నవంబర్ 5 మన వార్త ప్రతినిధి**
బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ విభాగ అధ్యక్షుడు పార్శపాకుల శారద శేఖర్ ఇందిరానగర్ అంగన్వాడిలో కనీస సదుపాయాలు కరెంటు. చిన్నారులకు ఫ్యాన్ అంగన్వాడీ టీచర్లకు కుర్చీలు లేవని మన వార్త పేపర్లో కథనం రావడంతో వెంటనే స్పందించిన బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ విభాగ అధ్యక్షుడు పార్శపాకుల శారద శేఖర్. కల్వకుర్తి ఏఈ శ్రీనివాసులతో ఫోన్ లో మాట్లాడి అప్పటికప్పుడు అంగన్వాడీ కేంద్రానికి కరెంటు కలెక్షన్ ఇప్పించడం జరిగింది. ఏఈ శ్రీనివాసులు ఆదేశాల మేరకు వెంటనే కరెంటు సిబ్బంది వచ్చి అంగన్వాడి కేంద్రానికి కరెంటు కలెక్షన్ ఇచ్చారు. వెంటనే స్పందించిన కల్వకుర్తి ఏఈ శ్రీనివాస్ కి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ఎస్సి విభాగం అధ్యక్షులుపరుశపాకుల శారద శేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరుష పాకుల శేఖర్ మాట్లాడుతూ తమ సొంత డబ్బులతో అంగన్వాడికి కావలసినవి ఫ్యాను రెండు కుర్చీలు ఇప్పించడం జరిగిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలో గర్భిణీలకు పిల్లలకు పోషకాహారాలు పిండి పదార్థాలు మధ్యాహ్నం భోజనం చిన్నారులకు అందిస్తుందని. అంగన్వాడిచిన్నారులకు ఇబ్బంది కలగకుండా అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్ పెట్టించడం జరిగిందని. అంగన్వాడీ టీచర్లు నిల్చోని చిన్నారులకు పాఠాలు చెప్పేవారని. టీచర్లు కూర్చోవడానికి రెండు కుర్చీలను ఇప్పించడం జరిగిందని ఇంక ముందు కూడా ఏదైనా అవసరం ఉంటే తను చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాం పర్వతాలు బ్లాక్ కాంగ్రెస్ బీసీ ఉపాధ్యక్షులు మరదకు సైదులు యాదవ్ కల్వకుర్తి బిసి టౌన్ ప్రెసిడెంట్ కోడెల గణేష్ కల్వకుర్తి ఎస్సీ సెల్ ఉపధ్యక్షులు ఇంజమూరి కరణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ రవీందర్ గౌడ్ సాయి విజయ్ సైదులుతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సి ఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం..




**జమ్మికుంట, నవంబర్ 05( మన వార్త ప్రతినిధి):**ముఖ్యమంత్రి,మంత్రి ,ఎమ్మెల్సీ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలనిషేకం చేశారు. వసతి గృహంలోనీ విద్యార్థులకు, ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు ఇటీవల డైట్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచినందులకు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని బాలుర వసతి గృహ లో నాయకులుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు ఎం.డి ఇమ్రాన్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని మరియు గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం విద్యార్థులపై నిర్లక్ష్య వైఖరి వహించుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి ,ఎస్టి ,బీసీ ,మైనార్టీ, మహిళా సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల కోసం 40శాతం డైట్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచి ,మరింత మంచి పౌష్టికాహారం అందించేందుకు కొత్త డైట్ ను సిద్ధం చేసిందని అన్నారు. విద్యార్థులకు డైట్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్..



**జమ్మికుంట, నవంబర్ 05( మన వార్త ప్రతినిధి):**
అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 26వ వార్డులో మురికి కాలువ నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ దిడ్డి రాముతో కలిసి మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు ప్రారంభించారు. పట్టణ అభివృద్ధి తన లక్ష్యమని అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజన పథకం అమలులో జమ్మికుంట ముందంజ..



**-గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని చేతి వృత్తుల వారికి వరం లాంటి విశ్వకర్మ యోజన.**
**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..**
**జమ్మికుంట, నవంబర్ 05( మన వార్త ప్రతినిధి):**
దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చేతి, కుల వారికి, కళాకారులకు విశ్వకర్మ యోజన పథకం గొప్పవరం లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీ టెక్నాలజీ సెంటర్ బోనగిరి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వకర్మ యోజన ట్రైనింగ్ సెంటర్ ను మంగళవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు. జమ్మికుంట కేంద్రంగా సుమారు 5000 మందికి వివిధ రకాల వృత్తులకు సంబంధించి ట్రైనింగ్ అందించి విశ్వకర్మ యోజన పథకాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న శ్రీ టెక్నాలజీ సెంటర్ నిర్వాహకులు శ్రీధర్ ని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అభినందించి, సన్మానించారు. చేతి పనులవారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం వారిని దేశీయ గ్లోబల్ మార్కెట్ తో అనుసానిందించడం ఈ పథకం యొక్క మరొక ఉద్దేశమన్నారు. ముఖ్యంగా ఇందులో తొలత 18 సాంప్రదాయ వృత్తుల కు ఈ స్కీం ప్రయోజనాలు అందుతున్నాయని, అందులో వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పనిచేసేవారు, చెప్పులు తయారు చేసేవారు, తాపీ మేస్త్రీలు, బుట్టలు, చాపలు, చీపిర్లు, కాళ్ల అల్లేవారు, సాంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు తయారు చేసేవారు, లాండ్రీ, టైలర్, చేపల వలలు తయారు చేసేవారు, సుత్తి పనిముట్లు తయారు చేసేవారు, తాళాలు తయారు చేసేవారు ఉన్నారని తెలిపారు. ఈ వృత్తుల వారికి బేసిక్ అడ్వాన్స్ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, ట్రైనీలకు రోజువారిరూ .500ఆర్థిక సాయం అందుతుందని, పారిశ్రామిక పనిముట్ల కోసం అవసరమైన వారికి రూ .15000ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అలాగే పిఎం విశ్వకర్మ సర్టిఫికెట్ తో పాటు గుర్తింపు కార్డును అందిస్తారని తొలివిడత రూపాయలు లక్ష వరకు, రెండో విడత రెండు లక్షల రుణం అందిస్తారని, దీనికి కేవలం 5శాతం వడ్డీ వసూలు చేస్తారని వివరించారు. ఇంతటి గొప్ప పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. జమ్మికుంట ప్రాంత ప్రజలు ఈ పథకాన్ని సద్వినియం చేసుకొని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటు విశ్వకర్మ యోజన కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పల్లపు రవి, ఇటికాల స్వరూప, తుడి రవిచంద్ర రెడ్డి, బచ్చు శివకుమార్, మోడం రాజు, రావుల శ్రీనివాస్, కొండ్లె నాగేష్, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుపా రాణి, పొనగంటి రవి, ముకుందం సుధాకర్, ఉడుగుల మహేందర్, కొండపర్తి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మాదారం గ్రామంలో బస్సులు రాక నానా ఇబ్బందు పడుతున్న విద్యార్థులు





**నవంబర్ 05మన వార్త ప్రతినిధి.**
మాదారం గ్రామానికి ఆర్టిసి బస్సుల రవాణా సౌకర్యం లో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని గత మూడు నెలలుగా మాదారం గుడిగాని పల్లి గ్రామాలకు పాఠశాల మరియు కళాశాలకు వెళ్లే విద్యార్థులకు బస్సు రవాణా సౌకర్యం ఏడు గంటల 30 నిమిషాలకు గతంలో ఉండగా అట్టి బస్సులు రద్దు చేశారని అదే విషయాన్ని విద్యార్థులు ప్రశ్నిస్తే శిరసవాడ దుందుభి వాగులో సీసీ రోడ్డు పగిలిపోయిందని. ప్రమాదకరంగా మారిందని బస్సు ఎలా నడుస్తుంద ని ఆర్టీసీ అధికారులు సాకుగా చూపిస్తూ బస్సులు నిలిపివేశారని విద్యార్థులునరకయాతన పడుతున్నారని మహిళలు వయోవృద్ధులుసమయానుకూలంగా బస్సులు లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కల్వకుర్తి బస్సు డిపో కు వెళ్లి మాకు బస్సు లేదు చాలా ఇబ్బందిగా ఉంది బస్సులు నడిపించమని అడిగితే అభం శుభం తెలియని వారి తో మీ గ్రామంలో పెద్ద మనుషులతో ఫోను చేయమనండి బస్సు వేస్తాం అని లేనిపోని గాలి మాటలు చెప్పి పంపియడం జరుగుతుందని గ్రామ పెద్దలు వెళ్లి అధికారులని అడిగితే బస్సులు నడుస్తున్నాయి కదా ఇంకా ఏమి కావాలి మీకు అని ముందుగా సమాధానం పంపిస్తున్నారని. కావున మీడియా మిత్రులు ఇట్టి సమస్యకు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూడాలని మాదారం విద్యార్థిని విద్యార్థులు పెద్దలు గ్రామస్తులు తదితరులు అన్నారు.